9వతేదీ లోపుగా దరఖాస్తులు ఆన్‌లైన్ చేయండి

బిఎల్ఓలకు ఈఆర్ఓ నాగ నరసింహారావు ఆదేశం

విశాలాంధ్ర - కాకినాడ : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ - 2024 లో వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును ఈ నెల తొమ్మిదో తేదీ లోపుగా ఆన్లైన్ చేయాలని కాకినాడ సిటీ నియోజక వర్గ ఈఆర్ఓ,కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు ఆదేశించారు. స్థానిక స్మార్ట్ సిటీ కార్యాలయంలో గురువారం ఏఈఆర్వోలు, బిఎల్ఓ లతో ఈఆర్వో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారణ చేసుకున్నాక ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణకు సమయం దగ్గర పడుతున్నందున వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ఓట్ల కోసం వచ్చిన దరఖాస్తులు, నాన్ ట్రేస్డ్‌తో పాటు వివిధ దశల్లో ఉన్న ఇతర దరఖాస్తులు అన్నింటిని వేగంగా పరిష్కరించడంలో బిఎల్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఏఈఆర్వోలు సీతాపతిరావు, మురళీకృష్ణ, నాగశాస్త్రులు, జాన్ బాబు, జి. వరహాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల సౌకర్యాలను పట్టించుకోని ఆర్టీసీ

ఆదాయం పైనే దృష్టి

విశాలాంధ్ర - జగ్గంపేట : నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే జగ్గంపేట ఆర్టీసి కాంప్లెక్స్ అసౌకర్యాలకు నిలయంగా మారింది. ఇక్కడ నుండి పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ, రాజానగరం, రాజమహేంద్రవరం, గోకవరం పట్టణాలకు విద్యార్థులు ప్రతి రోజూ వెళుతూ, వస్తూ ఉంటారు. వివిధ ప్రాంతాలకు ఇతర ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. అటువంటి ఈ కాంప్లెక్స్‌లో ఆర్టీసి ఆదాయం కోసం మాత్రమే చూస్తుంది. కాంప్లెక్స్ చుట్టూ ఎత్తుగా షాపింగ్ కాంప్లెక్స్‌ను, సైకిల్ స్టాండ్ వంటి వాటిని నిర్మించింది. దీంతో నీరు వెళ్ళే మార్గం లేక చిన్నపాటి వర్షం వస్తే బురద బురదగా తయారవుతుంది. కాంప్లెక్స్ ముందు భాగం బురద మయంగా మారడంతో కాంప్లెక్స్ లోనికి వెళ్ళలేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు నీరు నిలిచిపోయి ప్రయాణికులు జారి పడిపోతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యాలపై ఆర్టీసీ దృష్టి సారించకుండా కేవలం అధాయంపైనే దృష్టి సారిస్తుంది పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి ప్రయాణీకులు ప్రమాదాల భారిన పడకుండా చూడాలని, నీరు పోయే మార్గాన్ని ఏర్పాటు చేయాలని పలువురు ప్రయాణికులు కోరుతున్నారు.

అమలాపురంలో మిన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

విశాలాంధ్ర - అమలాపురం : గురువారం ఏనమల రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు బాణసంచా కాల్చి మితాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కేసీఆర్ మాయ మాటలు నమ్మి మోసపోయారని ఇప్పుడు కాంగ్రెస్ వల్లే మేలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, రేవంత్ రెడ్డి లాంటి యువ నాయకులు పార్టీకి ఎంతో అవసరమని అధిష్టానం ఆయనకు సీఎం పదవి కట్టబెట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజకవర్గ కన్వీనర్ గెద్దం సురేష్ బాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కుడుపూడి శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు పోలిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పంటలు దెబ్బతిన్న రైతుల్ని ఆదుకోండి

విశాలాంధ్ర - అమలాపురం : బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి మిచౌంగ్ తుఫాను ద్వారా కురు స్తున్న వర్షాలవల్ల గురువారం పి గన్నవరం నియోజక వర్గం అంబాజీ పేట మండలం కే పెదపూడి గ్రామంలో తడిసి ముద్దయిన ధాన్యం నిల్వలను, వరి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ళ దొరబాబు తెలిపారు. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మానేపల్లి అయ్యాజీవేమో మాట్లాడుతూ అకాలంగా వచ్చిన మిచౌంగ్ తుఫాను వల్ల అరటి, వరి కూరగాయలు రైతులు నష్టపోయారని వారిని వెంటనే ఆదుకోవాలని అన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, జిల్లా కార్యదర్శి అద్దాల వెంకటేశ్వర్లు, అసెంబ్లీ కో-కన్వీనర్ తిక్క సత్యనారాయణమూర్తి, బొంతు శివాజీ, చీకురుమల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ బిరా రాజారావు, నూకపెయ్యి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వీరమ్మ చెరువు కాలువలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేటలో ముంపునకు కారణమవుతున్న వీరమ్మ చెరువుకు వెళ్ళే కాలువను గురువారం ఆర్‌డబ్ల్యు యస్, పంచాయతీరాజ్ అధికారులతోను, ఇరిగేషన్ పంచాయతీ కార్యదర్శితోను కలిసి కాకినాడ జిల్లా జెసియస్ కోఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ పరిశీలించారు. ఈ కాలువ నిర్వహణాలోపం వలన, అనాలోచితంగా కాలువ వెడల్పును తగ్గించి నిర్మించిన డ్రైన్ వల్ల వర్షం వచ్చినప్పుడు కాలువ ఓవర్ ఫ్లో అయ్యి జగ్గంపేటలో అంబేద్కర్ నగర్, పల్లపువీధి, శెట్టిబలిజపేట, రత్నంపేట, మారిశెట్టి వారి వీధి, సత్యవేణి పేట, కాకినాడకు వెళ్లే ప్రధాన రహదారి ముంపునకు గురవుతున్నాయని వారికి తెలియజేశారు. తుపానుకు కూడా కొంత మంది ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందులకు గురయ్యారని వివరించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఈ సమస్యపై పలుమార్లు కలెక్టర్ దృష్టికి, జిల్లా పరిషత్ సమావేశాలలో సమస్య తీసుకు వెళ్లినా పరిష్కరించకపోవడంతో తన భార్య జగ్గంపేట జడ్పీటీసీ బిందు మాధవి కలెక్టర్‌కు వాస్తవ పరిస్థితి తెలియజేసినట్టు తెలిపారు. ఆమె స్పందించి డిపిఓ, డియల్‌పిఓ, వచ్చి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. సమస్యకు పరిష్కారం దొరకని పక్షంలో ప్రజల పక్షాన పోరాడైనా సాధిస్తామని తెలియజేసారు. ఈ పర్యటనలో జెఈ రాంజీ, ఈఓ పి ఆర్డీ కొండలరావు, పంచాయితీ కార్యదర్శి గణేష్ బాబు, ఇరిగేషన్ సిబ్బంది, వైసిపి నాయకులు చెరుకూరి జయరాజు, దత్తి శ్రీను, కట్టు రాజు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో కోనసీమ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - మామిడికుదురు : రాజమహేంద్ర వరం డివిజన్ స్థాయిలో జరిగిన దీరుభాయి అంబానీ క్విజ్ పోటీల్లో కోనసీమకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ కనబరిచి బహుమతులు అందుకున్నారు. మామిడికుదురుకి చెందిన నయినాల లితిష్ వర్ధన్, అమలాపురంకి చెందిన ఆదిత్య సాయి కుమార్ రాజమండ్రి శ్రీ చైతన్య స్కూలులో తొమ్మిదవ తరగతి సివిల్స్ బ్యాచ్ చదువుతున్నారు. బుధవారం రాజమహేంద్రవరంలో జరిగిన క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచి తూర్పు గోదావరి జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం చేతులమీదుగా సైకిల్స్ బహుమతులుగా అందుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను డీఈవో అబ్రహం అభినందిస్తూ ఇటువంటి క్విజ్ పోటీలు వల్ల విద్యార్థుల్లో సామర్థ్యం బయట పడుతుందని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూలు ప్రిన్సిపల్ నవ్యశ్రీ, సివిల్స్ ఇన్‌చార్జి అలిషా తదితరులు అభినందించారు.

12న నిరవధిక సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కాకినాడ : అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న టీచర్లు చాలా సంవత్సరాల కాలంగా స్థానికంగానే పనిచేస్తున్నారని, దీనివల్ల బాలల సంఖ్య చాలా తక్కువగా ఉంటుందని, ప్రభుత్వ టీచర్ల వలే అంగన్వాడీ టీచర్లను కూడా బదిలీలు చేస్తే బాలల సంఖ్య ఇంకా ఎక్కువ పెరుగుతుందని, ఎన్నికలలోపు అంగన్వాడీ టీచర్లను తక్షణమే బదిలీ చేయాలని, బాలల సంఖ్య తక్కువగా ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లో కలపాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు. మిచౌన్ తుఫాను సందర్భంగా డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మెను డిసెంబర్ 12కి వాయిదా వేశామని, 12వ తేదీన జరగబోయే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కాకినాడలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో గురువారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ సందర్శించారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని, ఎన్నికలలోపు అంగన్వాడి టీచర్లను బదిలీ చేయాలని, ఎస్ అచ్చుతాపురం, అశోక్ నగర్, రామకృష్ణారావుపేట, వార్ఫు రోడ్డు తదితర ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాలు సందర్శించామని అందులో బాలల సంఖ్య తక్కువగా ఉన్నా రని, బాలల సంఖ్య తక్కువగా ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లో కలపాలని, అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కరించక పోతే డిసెంబర్ 12 నుంచి సమ్మె తప్పదని ప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి సత్యనారాయణ (పిఎస్), ఎం సత్యనారాయణ, శ్యామల సత్యవతి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతి పథకంలో ఆరుగురికి ఆటోల పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : ఉన్నతి పథకం కింద స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు ఆదాయ ఉత్పత్తి కార్యకలాపాలలో భాగంగా ఆరుగురు మహిళలకు ఆటోలు పంపిణీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని బెనెట్ క్లబ్ వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ఆరుగురు మహిళలకు ఆటోలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నతి-మహిళా శక్తి పథకంతో మహిళలకు ఆదాయ వనరులు కల్పించే ఉద్దేశంతో ఆటోలు అందజేసినట్టు తెలిపారు. పెదపూడి, పెద్దాపురం, సామర్లకోట, కాకినాడ మండలాలకు చెందిన వివిధ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు 90 శాతం ప్రభుత్వ వాటా, 10 శాతం లబ్ధిదారుని వాటా పద్ధతిలో మొత్తం రూ.18.60 లక్షల విలువైన ఆరు ఆటోలను డీఆర్డీఏ- సెర్ప్ ద్వారా పంపిణీ చేసామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు ఈ ఆటోలు నడపడం ద్వారా తమ ఆదాయ వనరులు పెంపొందించుకోవడంతోపాటు భవిష్యత్తులో లోన్ సొమ్ము చెల్లించగలుగుతారన్నారు. ఈ ఆటోల ద్వారా లబ్ధిదారులు తమ కుటుంబాలకు ఆర్థిక సహకారం కల్పించుకోవాలని ఇంకా ఆసక్తి కలిగిన మహిళలు ఉంటే ఉన్నతి-మహిళా శక్తి పథకం కింద ఆటోలు అందజేయనున్నట్టు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కె. శ్రీరమణి, డిపిఎంలు బి. వెంకటేశ్వరరావు, పి.అశోక్ భరత్, వివి.పద్మావతి, వివిఆర్.రాయ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

విశాలాంధ్ర - కాకినాడ : సాయుధ దళాల పతాక దినోత్సవం 2023 పురస్కరించుకుని కలక్టర్ కృతిక శుక్ల, చైర్మన్ జిల్లా సైనిక వెల్ఫేర్ బోర్డ్ వారు కలక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవం 2023 విరాళాలు సేకరణ కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం 2022 విరాళాల సేకరణలో రు. 36,83,533 లతో రాష్ట్ర వ్యాప్తంగా రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడానికి కెప్టెన్ పి.సత్య ప్రసాద్, జిల్లా సైనిక సంక్షేమ అధికారి, కాకినాడ వారు విజయవాడ వెళ్లారని తెలియజేశారు. జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం పునర్నిర్మాణం చేసినట్టు తెలిపారు. ఈ పునర్నిర్మాణ కార్యక్రమానికి అధిక భాగం విరాళాన్ని అందజేసిన విశాఖపట్నం నకు చెందిన కీ.శే. డాక్టర్ సదాశివరావు కుమారుడు డాక్టర్ రవిశంకర్‌ను, ఒక రూమ్ నిర్మాణానికి సహకరించిన చోడవరపు పవన్ కుమార్‌ను, పునర్నిర్మాణానికి సహకరించిన వారినందరినీ అభినందిం చారు. కాకినాడ జిల్లాకు చెందిన ఇద్దరు వితంతువులకు నివాస స్థలము 300 చదరపు గజముల చొప్పున అందజేసినట్టు తెలిపారు. సాయుధ దళాల పతాక దినోత్సవం 2023 విరాళాలు సేకరణలో కాకినాడ జిల్లా మొదటి స్థానంలో నిలవాలని, దానికి జిల్లా ప్రజానీకం, వ్యాపారవేత్తలు, విద్యాసంస్థల యాజమాన్యాలు సహకారాన్ని అందించవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయం పర్యవేక్షకులు జి. చిన వెంకటరావు, సిబ్బంది, మాజీ సైనికులు పాల్గొన్నారు.

బాధితులకు ప్రభుత్వ అండ

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : తుపాను ప్రభావంతో కొండవరం గ్రామం ఇందిరానగర్‌లో సుమారు 50 ఇళ్ల పైకప్పులు ధ్వంస మైన బాధిత కుటుంబా లను గురువారం పిఠా పురం ఎమ్మెల్యే పెండం దొరబాబు పరామర్శించి 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులు బాధితులకు అందించారు. ఈ సందర్భంగా యు కొత్తపల్లి తహసీల్దార్ ప్రసాద్‌తో మాట్లాడి ప్రభుత్వం నుండి రావలసిన సహాయాన్ని వెంటనే వచ్చేలా చూడాలని ఆయన కోరారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ధ్వంసమైన ఇల్లును పునర్నిర్మాణం కోసం తన సహాయ సహకారాలు అందజేస్తాన్ని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుబ్బల తులసి కుమార్, కొండవరం ఎంపీటీసీ బుజ్జి, మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్, వైసీపీ నాయకులు కారే శ్రీనివాస్, దావీద్, సానా నాగు తదిత నాయకులు పాల్గొన్నారు.

చాగల్లు ఇన్‌చార్జి ఎంపీడీవోగా నిర్మల కుమారి

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా పి. నిర్మల కుమారి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపీడీవోగా పనిచేసిన బొలిశెట్టి రాంప్రసాద్ తూర్పుగోదావరి జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (డ్వామ ఏపిడి) గా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

బాధిత కుటుంబాలకు కన్నబాబు పరామర్శ

విశాలాంధ్ర - కరప : ఇటీవల కాలంలో అనారోగ్యాల కారణంగా మృతిచెందిన బాధిత కుటుంబాలను గురువారం కాకినాడ రూరల్ శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు కురసాల కన్నబాబు పరామర్శించారు. కరప గ్రామంలో అడ్వకేట్ నక్క రామదాసు తండ్రి నక్క లక్ష్మయ్య మృతి చెందారు. మేడిశెట్టి అప్పారావు మృతి చెందగా ఇరువురు కుటుంబాలను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నక్క వీరభద్రరావు జెడ్పీటీసీ వై. సుబ్బారావు, ఎంపీపీ శ్రీలక్ష్మి సత్తిబాబు, సర్పంచ్ ఆశాజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడవద్దు

విశాలాంధ్ర - గొల్లప్రోలు : పిఠాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే పెండం దొరబాబు గురువారం గొల్లప్రోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గొల్లప్రోలు పట్టణ శివారులోని జగనన్న కాలనీలో పర్యటించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గొల్లప్రోలు మండలం చేబ్రోలులో బుధవారం చెరువుకు పడిన గండిని పరిశీలించారు.

ఏకే మల్లవరం గ్రామంలో మిచౌంగ్ తుపాను కారణంగా పిబిసి కాలువ గండి పడి పొలాల్లో ఉన్న ధాన్యం రాసులు మరియు ధాన్యం కుప్పలు మొత్తం జలమయమయ్యాయి. ఆ స్థలానికి చేరుకొని నీట మునిగిన పంటలను ఎమ్మెల్యే దొరబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారికీ తప్పకుండ ప్రభుత్వం తరుపున సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గండి కొట్టిన పిబిసి కాలువ పనులను తక్షణమే పునరుద్ధరించాలని అధికారులను కోరారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల పంటలను పరిశీలించిన మంత్రి, ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెరవలి : మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వలన పెరవలి మండలం పెరవలి, కానూరు, ఉసులుమర్రు గ్రామాలలో నేలవాలిన వరిపంటలను గురువారం రాష్ట్ర సివిల్ సప్లైస్ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నష్టం కలుగకుండా ప్రభుత్వం తరుపున అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ధాన్యంలో తేమశాతం తేడాను పరిగణలోకి తీసుకొని రైతుకి, మిల్లర్లకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా చూస్తామని అన్నారు. రైతులు పంపిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరితగతిన అన్ లోడింగ్ అయ్యేలా చూడాలన్నారు. ఆఫ్లైన్, ఆన్లైన్ విధానంలో ధాన్యం కొనుగోలు చేయనున్నట్టు తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే మిల్లర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈసందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ రైతులకు అండగా ఈప్రభుత్వం ఉందని రైతాంగం ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సివిల్ సప్లైస్ డియం, పెరవలి మండల మండల వ్యవసాయ శాఖ అధికారి, పెరవలి మండల ఎంపీపీ, స్టేట్ డైరెక్టర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : పంటలు నష్టం వాటిల్లిన రైతులకు ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన జిల్లా పంచాయతీ అధికారిణి కె. భారతీసౌజన్య అధికారులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ, బడే రాజేశ్వరరావు అధ్యక్షతన నీట మునిగిన వరి పొలాల పైనా, గ్రామాల్లో శానిటేషన్ పైనా మండల స్థాయి అధికారులతోను, గ్రామ కార్యదర్శులతోను సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీ సౌజన్య మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వల్ల నీట మునిగిన పంటల వల్ల రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉపాధి హామీ సిబ్బంది సహకారంతో పంట కాలువలు ప్రక్షాళనకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం జగపతినగరం గ్రామంలో నీట మునిగిన వరి పొలాలను మండల వ్యవసాయ శాఖ అధికారిణి జోకా అమృతతో కలిసి పరిశీలించి కిర్లంపూడి మండలంలో జరిగిన పంట నష్టాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి రైతులకు న్యాయం జరిగేలా చేస్తానని తెలియజేశారు.

రైతులకు నష్టపరిహారంపై భరోసా కల్పించాలి

విశాలాంధ్ర - సీతానగరం: తుపాను ధాటికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందించే నష్టపరిహారంపై భరోసా కల్పించాలని టిడిపి రాజానగరం ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. మండలంలోని రఘుదేవపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వరద ముంపునకు గురైన పంటలను గురువారం రాజమండ్రి టిడిపి పార్లమెంటు సభ్యులు కె ఎస్ జవహర్, వెంకటరమణ చౌదరి పరిశీలించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ తాడేపల్లి క్లాసులో కూర్చుంటే వైయస్ జగన్‌కు రైతుల కష్టాలు అర్థం కావన్నారు. వరి, మొక్కజొన్న, పొగాకు, కూరగాయల పంటలు వంటివి తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఇప్పటికే రైతులు ఎకరాకు 30 నుండి 70 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టారని అన్నారు. వీరికి ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా, చంద్రు సత్య ప్రసాద్, కుళ్ళ శివ, అడపా వీరబాబు, శ్రీను, టిడిపి, నాయకులు, కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి మంచినీరు ప్రభుత్వ లక్ష్యం



విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతీ ఇంటికి మంచినీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా మంచినీటి వసతిని కల్పిస్తుందని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలంలోని చదలాడ గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా సుమారు 28 లక్షల రూపాయలతో చేపట్టే మంచినీటి పథకానికి గురువారం ఆయన జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, గృహ సారధులు మండల కన్వీనర్ గోపు మురళి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు యినకొండ వీర విష్ణుచక్రంలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఒబిలిశెట్టి అబ్బాయి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దొరబాబు మాట్లాడుతూ తాగు, సాగునీటికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాశీ విశ్వనాథం, ఒబిలిశెట్టి ఆనందం ఎంపీటీసీ గణేష్, నాగోబోయిన రాజుబాబు, తుమ్మల అచ్యుతరామయ్య, సుందరెడ్డి రాజు, లక్కాకుల కృష్ణ, శేరు వెంకబాబు, వేమన దత్తుడు, లంక శివ, వాసిరెడ్డి శ్రీనివాస్, కుంటే అమరావతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

స్వయం ఉపాధికి చేయూత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : మహిళా , ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా "ఉన్నతి మహిళా శక్తి" కార్యక్రమంలో భాగంగా జిల్లాకు చెందిన ఆరుగురు మహిళా లబ్ది దారు లకు రూ.18.84 లక్షల తో ఆటో రిక్షా పంపిణీ చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వైఎస్సార్ క్రాంతిపథం - ఉన్నతి మహిళాశక్తి కార్యక్రమంలో లబ్ధిదార మహిళకు యూనిట్ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. మాధవీలత మాట్లాడుతూ, మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం బలపడుతుందనే లక్ష్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పథకాల అమలులో పెద్ద పీట వేసినట్టు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు స్థిరమైన ఆదాయం కల్పించే ఉద్దేశంతో జీవనోపాధి కోసం ఉన్నతి కార్యకలాపాల కింద వడ్డీ రహిత రుణం కింద ఆటో రిక్షాలను అందించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరుగురు స్వయం సహాయక సంఘాల మహిళలకి ఉన్నతి మహిళాశక్తి కార్యక్రమంలో రూ.18,84,116 వ్యయంతో కొనుగోలు చేసిన 6 ఆటోలను లబ్ధిదారులకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి గ్రీనింగ్ సుందరికరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, డిఆర్‌డిఎ పిడి - పి. వీణాదేవి, డిపివో జేవి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న నెలటూరు కాలువ

విశాలాంధ్ర - చాగల్లు : మండలంలోని నెలటూరు గ్రామంలోని కాలువ గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో కాలువ పరిసరాలలో ఉన్న వరిచేలు కోకో తోటలు, అరటి తోటలు నీట మునిగాయి. రెండు రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరద ముంపు నుండి పంటచేలు బయటపడుతున్నాయి. రైతులు తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టు కుంటున్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లపై అవగాహన

విశాలాంధ్ర - సామర్లకోట : ఈవీఎం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎలక్షన్ ఈవీఎంల డెమోనేషన్ ఆఫీసర్ జగన్నాథం తెలిపారు. వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికల పై ఇప్పటి నుంచే అవగాహన కార్యక్రమాలు ఎలక్షన్ కమిషన్ నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఈవీఎం పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. డెమోనేషన్ ఆఫీసర్ జగన్నాథంతో పాటు మున్సిపల్ మేనేజర్ జ్యోతి రాణి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Known to all that applicant **Medapati Venkataramareddy, S/o. Medapati Bapireddy** and Co-Applicant Medapati Bapireddy, S/o Medapati Rama Reddy have been sanctioned a Housing Loan by **Repco Home Finance Ltd.,** for Purchase of Falt RCC Roofed G+1 floored building (to be Constructed), Consists of 108.55 sq. Yards +55.91 sq.yards total164.46 sq.yards after removal od old tiled roofed house bearing D.No.1-110 in 1st Block in R.S.No.101/38, Tossipudi Village and Gram Panchayat, Biccavolu Mandal, Biccavolu Sub Registry,East Godavari District, Covered under two settlement Deeds:

Property Schedule under Settlement deed No.6165/2022

Item No.1
EAST : Site of Kovvuri Venkata Reddy 72.03 ft
SOUTH : Site of Kovvuri Veera Reddy 7.10 ft
WEST : Item -2 Site 12.03 ft
NORTH : Item -5 Site 7.06 ft
Within the above boundaries 11 sq yards or 9.20 Sq meters

Item No.2
EAST : Item 1 &5 sites 16.06 ft
SOUTH : House Wall of Medapati Satyanarayana Reddy 43.02 ft
WEST : Rajaveedhi 17.03 ft
NORTH : Item-3, 4 some part and property of Medapati Venkata Rama Reddy 40.06 ft
Within the above boundaries 78.43 sq.yards or 65.77 sq.meters

Item No.3
EAST : Item 4 Some part and site of Medapati Venkata Rama Reddy some Part 5.03 ft
SOUTH : Item-2 Site 25.06 ft
WEST : Rajaveedhi 5.03 ft
NORTH : Property of Medapati Venkata Rama Reddy 25.06 ft
Within the above boundaries 14.87 Sq.yards or 12.43 Sq.meters

Item No.4
EAST : Property of Medapati Venkata Rama Reddy 3.03 ft
SOUTH : Item- 2 Site 3.03 ft
WEST : Item -3 3.03 ft
NORTH : Property of Medapati Venkata Rama Reddy 3.03 ft
Within the above boundaries 1.17 Sq.yards or 0.98 Sq.meters

Item No.5
EAST : Site of Kovvuri Venkata Reddy 3.01 ft
SOUTH : Item-1 Site 3.03 ft
WEST : Item -2 Site 3.01 ft
NORTH : Property of Medapati venkata Rama Reddy 10.06 ft
Within the above boundaries 3.08 Sq.yards or 2.58 Sq.meters

Total of above 5 items 108.55 sq.yards or 90.76 sq.meters with all rights.

Property Schedule Under Sale deed No.6166/2022

Item No: 1
EAST : Site of Kovvuri venkata Reedy 12.06 ft
SOUTH : Property of Medapati Venkata Rama Reddy 24.0 ft
WEST : Item-2& 3 site some part and property Medapati Venkata Rama Reddy 11.0 ft
NORTH : Item-4 Site 24.0ft
Within the above boundaries 31.34 Sq.yards or 26.20 Sq.meters

Item No.2
EAST : Item 1 Site 5.06 ft
SOUTH : Item-3 some part and property of Medapati Venkata Rama Reddy 27.0 ft
WEST : Rajaveedhi 6.0 ft
NORTH : Item-4 site 27.0ft
Within the above boundaries 17.25 sq.yards or 14.42 sq.meters

Item No.3
EAST : Item -1 2.0 ft
SOUTH : Site of Medapati Venkata Rama Reddy 3.03 ft
WEST : Site of Medapati Venkata Rama Reddy 2.0 ft
NORTH : Item-2 site 3.03 ft
Within the above boundaries 0.72 sq.yards or 0.60 sq.meters

Item No.4
EAST : Site of Kovvuri Venkata Reddy 1.01 ft
SOUTH : Item 1&2 sites 51.0 ft
WEST : Rajaveedhi 1.04 ft
NORTH : Site of Dwarampudi Satyavathi 5.1 ft
Within the above boundaries 6.60 sq.yards or 5.52 sq.meters

Total of above is 164.46 sq.yards of site in that RCC Roofed G+1 floored building (to be constructed) with doors, windows, with all its easementary and Prescriptive rights.is in favor of **Medapati Venkataramareddy** and the same to mortgaged by Medapati Venkataramareddy in favour of **Repco Home Finance ltd.,** Rajahmundry Branch to avail Housing loan for Construction of House Rs.25,00,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

E.Murali Sreedhara Babu, Advocate
Office : D No.75-7-34, Suryodaya Towers,
Gandhipuram-2, Rajahmundry.

రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తుపాను కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని చెల్లించాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ కోరారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షం కారణంగా పొగాకు,వరి,మిర్చి, వేరుశనగ,వివిధ రకాల కూరగాయలు సాగు చేసుకుంటూ పంటలు పండించే రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతులకు వెంటనే ప్రభుత్వం నష్టపరిహారాన్ని అందించాలని నరేష్ కోరారు. బయ్యనగూడెం గ్రామంలో నీట మునిగిన పంటను నరేష్ పరిశీలించారు.

రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కార ణంగా నష్టపోయిన రైతులను, ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలా దేవి పేర్కొన్నారు. రైతులు పండించుకుంటున్న పంట మీచౌంగ్ తుఫాన్ కారణంగా నీట మునిగి పంటలన్ని పాడైపోయాయని రైతులు ఏమి చేయాలో తెలియని అయ్యో మాయ స్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపట్టి వరద బాధిత రైతులను ఆదుకుని వారికి నష్టపరిహారం చెల్లించాలని మేఘలదేవి ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

పొగాకు పంటలను పరిశీలించిన పొగాకు బోర్డు చైర్మన్

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పొగాకు తోటలకు ఎకరానికి 50 వేల రూపా యలు

రుణాలు ఇవ్వనున్నట్లు కేంద్ర పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ తెలిపారు గురువారం ములగలంపల్లి గ్రామంలో వర్షానికి దెబ్బతిన్న పొగాకు పంటలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఏజెన్సీలో పొగాకు పంటలు ఎంతవరకు దెబ్బతిన్నాయో వివరాలు సేకరించాలని అన్నారు రైతులను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు బోర్డు సూచించిన మేరకు మాత్రమే పొగాకు పంటలను వెయ్యాలని అన్నారు పొగాకు పంట పొలంలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పంపించి పొగాకు బోర్డు సి టి ఆర్ ఐ శాస్త్రవేత్తలు సూచన మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించారు ఈయనతోపాటు జంగారెడ్డిగూడెం వేలం కేంద్రం 1 అధ్యక్షులు ఘంటసాల గాంధీ పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం. ఆదిశేషయ్య, రైతులు కరాటం రెడ్డి బాబు శ్రీహరి దాసు తదితర రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : తుపాను వల్ల నష్టపోయిన వరి, మొక్కజొన్న, పొగాకు, పత్తి తదితర పంటలను ప్రభు

త్వం అంచనా వేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆదివాసి మహాసేన జాతీయ అధ్యక్షులు హేమంత్ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం నాడు జీలుగుమిల్లి ప్రాంతంలో ఉన్న రైతంగంతో పంటలను పరిశీలించడం జరిగింది. తుఫాన్ వల్ల పంటలన్నీ ముంపు గురైనయని పంటలపై పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టిన రైతులు తీవ్రమైన ఆవేదన చెందుతున్నారని. తుఫాను కన్నీటి మిగిల్చింది. ఇచ్చిందని అన్నారు. పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకునేలా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వం వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహాసేన నాయకులు వంజం దుర్గారావు, ఎలమర్తి విజయ్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు సిహెచ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర - కైకలూరు: మండలం లోని పందిరిపల్లి గూడేం, వడ్లకూటితిప్ప, పెంచికలమర్రు, గుమ్మళ్ళపాడు,

కొట్టాడలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మేత్స త్రినాథ్ రాజు,రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక కన్వీనర్ క్లస్టర్ భలే ఏసురాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ పర్యవేక్షణలో బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భముగా మహిళలకు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ హామీ పత్రాలను అందిచారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మేత్స వెంకటేశ్వరరాజు (వెంకటరాజు-కలిదిండి),రాష్ట్ర టిడిపి వడ్డీ సాధికారిక ఉపాధ్యక్షులు జయమంగళ సుబ్బరాజు,వీరాబత్తిన సుధ, పందిరిపల్లి గూడేం బూత్ కన్వీనర్ ఘంటసాల నాగార్జున, ఘంటసాల బాలాజీ,పెంచికలమర్రు బూత్ కన్వీనర్ జయమంగళ బాలకృష్ణ, వడ్లకూటితిప్ప బూత్ కన్వీనర్ సైదు గాంధీ,సైదు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ముంపునకు గురైన పొలాల సందర్శన

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : స్థానిక రామయ్య చెరువు ఆయకట్టు ప్రాంతంలో ముంపునకు గురైన వరి పంట

పొలాలను గురువారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి గురునాధ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సంద ర్భంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. రైతులు తమ గోడును గురునాథరావు వద్ద వెళ్ళబుచ్చారు. అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ వాణిజ్య పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని ముఖ్యంగా వరి రైతుల పరిస్థితి దయనీయమని, ఒక్క గింజ కూడా చేతికి వచ్చే పరిస్థితి లేదని పూర్తిస్థాయిలో రైతాంగం నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జంగారెడ్డిగూడెం మండలంలో సుమారు 12 వేల నుండి 15వేల ఎకరాలు వరి సాగు చేశారని వర్షాలకు ముందు సుమారు 5000 ఎకరాలు పంట చేతికి వచ్చిందని మిగతా పదివేల ఎకరాలు వరి పంటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తక్షణమే ప్రభుత్వం వీరిని ఆదుకొని పంట నష్టం కింద ఒక్కొక్క రైతుకి సుమారు ఎకరానికి కనీసం రూ.50 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తే తప్ప రైతులు కోలుకోలేరని, అరకొర సాయం చేసి రైతులను అవమానపరచొద్దని రైతులు పక్షాన జెట్టి గురునాధరావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులు గంగుల ఏసుబాబు, నేదునూరి అప్పారావు, సూర్ల నాగేశ్వరరావు, ఉగ్గం నాగేశ్వరరావు, నేదునూరి శ్రీను, పాకిరం సుబ్బారావు, జీరి ఆంజనేయులు, కొత్తూరు పెంటయ్య. కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాసరావు, హీరా హకీమ్, పిండి రాము, వీరవల్లి సోమేశ్వరరావు, మొగలినీడి శ్యామ్, కొల్లి రామ సూరి రెడ్డి, వసంతాటి మంగరాజు, జమీర్, బోను దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవటం శోచనీయం

విశాలాంధ్ర-మండవల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అమలు చేస్తున్న పలు పథకాలు రాష్ట్రంలో అమలు కాకపోవటం శోచనీయమని కిసాన్ మోర్చా ఏలూరు జిల్లా అధ్యక్షులు కీర్తి

వెంకటరాం ప్రసాద్ అన్నారు.మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వరి పైర్లను గురువారం బిజెపి నాయకులు పరిశీలించారు.ఈసందర్భంగా కీర్తి ప్రసాద్ మాట్లాడుతూ పంటల భీమా పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసి ఉంటే రైతులకు తుపాను నష్ట పరిహారం అందేదన్నారు.వానలు ఆగి రెండు రోజులు గడిచినా అధికారులెవ్వరు రైతుల వద్దకు రాలేదని విమర్శించారు.రైతులను ఆదుకోవాల్సిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని కీర్తి ప్రసాద్ డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండి దివాకర్ , తానంకి నాగసాయి, చెన్నంశెట్టి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు చేసేందుకు

కృషి చేస్తున్నట్లు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ తెలిపారు. గురువారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలి కల గురుకుల పాఠశాలకు రోటరీ క్లబ్ ద్వారా పది ఫ్యాన్లు , 30 ట్యూబ్ లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా దాకారపు కృష్ణ మాట్లాడుతూ గురుకులంలో ఫ్యాన్లు , లైట్ల అవసరం ఉందని తమ దృష్టికి రావడంతోనే జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షులు రొంగల దేవి ప్రసాద్, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, ఎస్ఆర్ఎంటి. సూర్యనారాయణరెడ్డి ఆర్థిక సహకారంతో వారి అవసరాన్ని తీర్చామన్నారు. అనంతరం కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు దాకారపు కృష్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ భవిరిశెట్టి తిలక్, మాజీ సెక్రటరీ ఉడా రామ్ గోపాల్, సభ్యులు కుమ్ముకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దువ్వ వయ్యేరును పరిశీలించిన కారుమూరి

విశాలాంధ్ర- తణుకు : తుపాను కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఎర్ర

కాలువకు వరద నీరు పెరగడంతో నియోజక వర్గంలోని తణుకు మండ లం దువ్వ వయ్యేరుకు వరద పరిస్థితిని గురువారం మంత్రి కారు మూరి పరిశీంచారు. వరద కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. అక్కడ నివశిస్తున్న నిర్వాసితులను వెంటనే కాళీ చేయించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తుపాను కారణంగా నష్టపోయిన

రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఏలూరు పార్లమెంట్ మాజీ సభ్యులు మాగంటి వెంకటేశ్వరరావు (బాబు) తెలిపారు. ఆయన గురువారం మండలంలో కన్నాపురం, దిప్పకాయలపాడు, గ్రామాలలో పార్టీ నాయకులతో కలిసి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి, పొగాకు, పంటలను పరిశీలించారు. అనంతరం కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ఠ రామకృష్ణారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా వివిధ పంటలను సాగు చేసుకుంటున్నా రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వెంటనే పంట నష్టపోయిన రైతులను ఆదుకొని నష్టపరిహారాన్ని చెల్లించాలని, రైతులకు ఇచ్చిన రుణాలు రీ షెడ్యూల్ చేయాలని అన్నారు. రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరల చంద్రబాబు నాయుడు కొన సాగుతారని ఆయన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పారేపల్లి నరేష్, పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి,పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు పాల్గొన్నారు.

డల్హౌసీ ట్రెక్కింగ్‌కు యూత్ హాస్టల్స్ సభ్యులు

విశాలాంధ్ర -భీమవరం: సముద్ర మట్టానికి 8,000 అడుగుల ఎత్తులో హిమాలయాలకు పశ్చిమ ప్రాంతములో ఉన్న డల్హౌసీ స్నో ట్రెక్కింగ్ - కం - ట్రైనింగ్ ఎక్సపెడిషన్ -2023-24 పేరున

నిర్వహించే సాహసోపేతమైన యాత్రలో పాల్గొనే అరుదైన అవకాశం భీమవరం యూనిట్ కు లభించిందని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా యూనిట్ చైర్మన్ ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ అధ్వర్యంలో నిర్వహించే స్నో ట్రెక్కింగ్‌కు భీమవరం యూనిట్ గురువారం తరలి వెళ్లింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ డల్హౌసీ హిమాలయ పర్వత పాణువులలోప్రకృతి అత్యంత సుందరమైన, రమణీయమైన ప్రదేశాలలో ఒకటి గా ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రదేశమని, డల్హౌసీ "హిల్ స్టేషన్" సముద్ర మట్టానికి 1970 మీ. ఎత్తులో ఉంటుందనిఅందమైన దేవదారు వృక్షాలు, పచ్చిక మైదానాలు, మంచుతో కప్పబడిన పర్వత శిఖరాలు, పురాతన మఠాలు, మెరిసే సరస్సులు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయనుటలో సందేహము లేదని ఆయన వివరించారు. ట్రెక్కింగ్ కు జానపాటి మధుసూదనరావు, కటికిరెడ్డి వెంకటరత్నం, భాస్కరపెద్దిరాజు, వోలేటి లక్ష్మణరావు, స్వామి, ఉదయ భాస్కర్,పల్లాలరాజు, దుర్గా ప్రసాద్ శ్యామసుందరరాజు,లక్ష్మీపతి రాజు తదితరులు వెళ్లారు.

అన్నదాతలను నిండా ముంచిన తుపాను

విశాలాంధ్ర - చాగల్లు : తుఫాను బీభత్సం సృష్టించింది గురువారం నాటికి మూడు రోజులుగా

కురుస్తున్న భారీ వర్షానికి చాగల్లు మండలంలోని పలు గ్రామాలు చెరువు లను తలపించడంతో రైతులు నిలువునా ముని గారు. వరి పంటలతో పాటు గా కూరగాయలు, అరటి తోటలు ముంపునకు గురయ్యాయి. మార్కొండపాదు, మల్లవరం ,చాగల్లు, నందిగంపాడు, బ్రాహ్మణగూడెం, చంద్రవరంలో అరటి 100 హెక్టార్లు, కూరగాయల పంటలు 5 హెక్టార్లలో నష్టం వాటిల్లిందని, 143 మంది రైతులకు నష్టం వాటిల్లి నట్లు అధికారులు తెలిపారు.

కెఏఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అనపర్తి : రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో జరిగిన రిలయన్స్ క్విజ్ పోటీల్లో అనపర్తి కెఏఆర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటినట్లు ప్రధానోపాధ్యాయురాలు కర్రి సుజాత తెలిపారు.

గురువారం ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వందకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న క్విజ్ పోటీల్లో కె ఏ ఆర్ ఉన్నత పాఠశాలకు చెందిన సాత్విక్, జస్వంత్ టీం పైన చేరుకుని నాలుగు స్థానం సాధించారని చెప్పారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్రహం చేతుల మీదుగా సైకిల్ తన బహుమతిగా అందజేయడం జరిగిందని సుజాత తెలిపారు. విద్యార్థులను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు అభినందించారు.

వైసీపీ నుండి టీడీపీలోకి

విశాలాంధ్ర - అనపర్తి : కుతుకులూరుకు చెందిన వైసిపి నాయకులు, బూత్ ఇన్‌చార్జి గుడిమెట్ల అచ్చిరెడ్డి టీడీపీలో చేరారు. గురువారం రామవరంలో రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, రామచంద్రా రెడ్డి, శివారెడ్డి, సతీష్ రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.

రావులపాలెం మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం

మండల పరిషత్ అధ్య క్షురాలు కర్రి లక్ష్మి వెంకట నాగాదేవి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు సభకు తెలియజేశారు. మండల పరిషత్ అధ్యక్షులు మాట్లాడుచూ అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన వారికి, పంట నష్టం ఇప్పించుటకు అధికారులు కృషి చేయాలని, పంట చేలలో వర్షపు నీరు బయటికి పోయేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో కేతరాజుపల్లి గ్రామంలో డ్వాక్రా సమస్యను పరిష్కరించవలసినదిగా జెడ్పీ టీసీ సభ్యులు కుడుపూడి శ్రీనివాసరావు తెలిపారు. అధిక వర్షాలవల్ల పంట నష్ట పోయిన పంట పొలాలలో పర్యటించి శాసన సభ్యులు చిర్ల జగ్గి రెడ్డి పర్యటించి అధికారులకు సూచనలు ఇచ్చారని నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. వైస్ ఎంపిపి గన్నవరపు వెంకటరావు, బి. ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. రాజేంద్ర ప్రసాద్, ఇన్‌చార్జి తహశీల్దార్ బి. మృత్యుం జయరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం : పలువురిపై కేసు నమోదు

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు మండలంకాపవరం శివారు గోవర్ధనగిరి మెట్ట

సమీపంలో హర్ష టీ హబ్ ఎదురుగా జాతీయ రహ దారిపై విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ పౌరసఫరాల అధికారి , కొవ్వూరు నిర్వహించిన తనిఖిలలో జంగారెడ్డిగూడెం నుండి కాకినాడ వెళ్తున్న లారీలో అక్రమంగా తరలిస్తున్న 12000 కేజీల రేషన్ బియ్యంను పట్టుకుని సీజ్ చేసి నిడదవోలు ఎం.ఎల్ ఎస్ గోదాముకు తరలించారు. కొవ్వూరు రూరల్ పోలీసు స్టేషంలో కొవ్వూరు మండల డిప్యూటీ తహశీల్దార్ గోలుగూరి బాపిరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. సరుకు యజమాని తొండపు శ్రీనివాసరెడ్డి, జంగారెడ్డిగూడెం లారీ యజమాని మహంకాళి శ్రీనివాసరావులపై కేసు నమోదు చేశారు.

మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం : పలువురు పరామర్శ

విశాలాంధ్ర - సీతానగరం: రాజానగరం నియోజకవర్గ మాజీ టిడిపి ఎమ్మెల్యే పెందుర్తి

వెంకటేష్ తండ్రి రామచంద్ర రావు గారు స్వర్గస్థులు కావడంతో పలువురు టిడిపి నాయకులు పరామర్శిం చారు. గురువారం టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ కె.ఎస్. జవహర్ , టిడిపి రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి కలిసి పెందుర్తి వెంకటేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున వారిని పరామర్శించారు.

రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు చాగల్లు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

విశాలాంధ్ర - చాగల్లు : ఇటీవల ఏలూరు పోలీస్ స్కూలు లో జరిగిన జిల్లా స్థాయి సబ్

జూనియర్స్ హ్యాండ్ బాల్ సెలక్షన్లలో చాగల్లు విద్యా ర్థులు పాల్గొని రాష్ట్రస్థాయి పోటీలకు ఐదుగురు ఎంపికయ్యారు అని పిడి జె. విజయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారు జి. జాహ్నవి, ఆర్. నవ్య, కే జ్ఞానేశ్వరి, ఎస్. బేగం, టి.ప్రసన్న, వి. అభిరామ్ ఎంపికయ్యారు . వీరిని పాఠశాల హెచ్‌ఎం వీర్రాజు, ఎంఈఓ వి. ఖాదర్ బాబు, ఉపాధ్యాయ సిబ్బంది, పేరెంట్స్ కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, భగవాన్, పీఈటీలు ముని, ప్రేమ్ అభినందించారు త్వరలో జరగబోయే (తెనాలిలో) రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని హెచ్‌ఎం వీర్రాజు తెలిపారు.

ఆత్రేయపురం మండలంలో ఆడుదాం-ఆంధ్ర

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయములో



మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆడుదాం-ఆంధ్ర సమావేశానికి ఎంపిడిఓ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ముదునూరి రామరాజు ఆప్కాస్ డైరక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్, కనుమూరి శ్రీనివాసరాజు, ఇఓ (పిఆర్ & ఆర్‌డి) డి శ్రీనివాస్, మండల పరిషత్ పరిపాలానాదికారి టివి సురేంద్ర రెడ్డి పాల్గొన్నారు. అనంతరం గ్రామ సచివాలయ సిబ్బందికి టోర్నమెంట్ క్రీడా సామాగ్రి మండల పరిషత్ అధ్యక్షురాలు కుండ అన్నపూర్ణ, ఎంపిడిఓ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ముదునూరి రామరాజు, ఆప్కాస్ డైరక్టర్ కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్, కనుమూరి శ్రీనివాసరాజు, వారి చేతుల మీదుగా అందచేసారు.

దెబ్బతిన్న పంటలు

విశాలాంధ్ర-దేవరపల్లి: మిచాంగ్ తుపాను వల్ల దేవరపల్లి మండలంలో అరటి, మిరప, పొగాకు

తోటలు నేలవాలి వర్షం నీరు పంటపై ప్రవహించడంతో పంటలు దెబ్బతిన్నాయి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి చేతికి వచ్చిన పంట తుఫాను వల్ల భారీ నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని వరి పొలాలు పంట కోయకుండానే వర్షం నీటిలో మునిగిపోయాయన్నారు. వేలాది ఎకరాల్లో పొగాకు తోటలు దెబ్బతిన్నాయని, వాటికి కూడా సహాయం అందించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

తుఫానుకు నష్టపోయిన పంటలను వరి పొలాలను పొగాకు తోటలను ప్రజాప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి, గోపాలపురం టిడిపి ఇన్‌చార్జి మద్దిపాటి వెంకటరాజు, జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి డి. సువర్ణ రాజు, వైకాపా, టిడిపి, జనసేన నాయకులు పంట పొలాలను పరిశీలించి రైతుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నష్టపోయిన రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

విశాలాంధ్ర గోపాలపురం : తుఫాను

కారణంగా పంట నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుం దని ఎవరు కూడా అధైర్య పడద్దని శాసనసభ్యులు తలారి వెంకట్రావు తెలి పారు. ఇటీవల తుపాను వల్ల నష్టపో యిన గ్రామాలలో గురువారం ఆయన పర్యటించి రైతులతో మమేకమై వాళ్లకి జరిగిన నష్టాలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సుమారుగా 800 హెక్టార్లో వరి, 600 హెక్టార్లలో పొగాకు, 8 హెక్టార్లలో మొక్కజొన్న,4 హెక్టార్లలో వేరుశనగ 6 హెక్టార్లలో ప్రత్తి పంటలు నీటమునగడం, పడిపోవడం గుర్తించామన్నారు. ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారు లకు పంపినట్లుగా మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొవ్వాడ కాలువ ఎగువ నుండి వచ్చే వరద నీరు కారణంగా మండలం లోని చిట్యాల వెంకటాయపాలెం చెరుకుమిల్లి గ్రామాలలో ప్రతి ఏటా పంట మునిగి నష్టం వాటిల్లు తుందని, ఏటా సుమారు రెండు కోట్ల రూపాయలు రైతులకు పంట నష్టపరిహారం చెల్లిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ కాకులపాటి లలిత, ఇన్‌చార్జి తహసిల్దారు కృష్ణ, ముచ్చిక రవి, ఎండపల్లి శేఖర్ బాబు, పీతల ప్రసాద్ బాబు రైతులు పాల్గొన్నారు.

బాధితులకు తక్షణమే పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర-గోపాలపురం : తుపాను వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకుని ఎకరానికి 20,000

రూపాయలు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని గోపాలపురం నియోజక వర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి సువర్ణరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని బీమోలు గ్రామంలో తుఫాను కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతుల నీట మునిగిన వరి పొగాకు పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతుల బాధలు తెలుసుకుని,ప్రభుత్వం తరఫున రైతులకి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మిల్లర్ల వలన రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు తగిన పరిష్కారం చూపించి,లోప భూయిష్టమైన ధాన్యం కొనుగోలు విధానాన్ని సరి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పసల్ బీమా పథకం ప్రీమియం చెల్లంచక పోవటం వలన,కేంద్రం నుంచి రైతులకి రావాల్సిన భీమా సహాయం రాలేదు,కాబట్టి ప్రభుత్వమే తక్షణ చర్యగా నష్టపోయిన రైతులకి ఎకరాకు 20000 చెల్లించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ జనసేన అధ్యక్షులు గంద్రోతు ఉమామహేశ్వరరావు, తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు దాకవరపు.అప్పారావు, ప్రగడ రాంబాబు,గణపతి ,రామ్ లీలా, వీర మహిళ శాంతి, రెడ్డి సుబ్రహ్మణ్యం, జనసేన, తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - కరప : నష్టపోయిన ప్రతి

రైతును ప్రభుత్వం ఆదుకుని రైతుల వద్దనున్న ప్రతి గింజను కొనాలని రాష్ట్ర బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు పేర్కొన్నారు. గురువారం కరప మండలం యండమూరి గ్రామంలో తుఫాన్ కారణంగా నీట మునిగి కుళ్లిపోయిన వరి పొలాలను కాకినాడ రూరల్ బిజెపి కన్వీనర్ లీలావతి ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వీర్రాజు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో నీట మునిగిన వరిచేలు రోజులు వ్యవధిలో ఉండిపోవడం వలన సమస్య తీవ్రంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ సంఘం అధ్యక్షులు ఎం రాజశేఖర్ బృందం కరప వేములవాడ వలసపట్ల నడకుదురు పెనుగుదురు తదితర గ్రామాలలో పర్యటించి, రైతులకు నష్ట పరిహారం అందించాలని తెలిపారు. తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతును ఆదుకోవాలని అన్నారు.

ధాన్యం రాసుల పరిశీలన

విశాలాంధ్ర - పెద్దాపురం : తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుం

దని ఏపీ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. మండలలోని కాండ్రకోట, కట్టమూరు గ్రామాల్లో తుఫాన్ కారణంగా నీట మునిగిన పంట పొలాలు, ధాన్యం రాసులను గురువారం డిఎల్డీఓ కెఎన్వి ప్రసాద్, జడ్పీటీసీ గవరసాని సూరిబాబు, వ్యవసాయ శాఖ ఏఓ సంజయ్ కుమార్, తహసిల్దార్ వి జితేంద్ర, ఎంపీడీఓ అశోక్ కుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ విపత్తుల సమయంలో రైతాంగాన్ని, ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతాంగానికి కల్గిన నష్టాన్ని గుర్తించి పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలును సద్వినియోగం చేసుకోవాలని దొరబాబు అన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో పంటలను పరిశీలించి రైతులను పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వ్యవసాయ సలహా మండలి సభ్యులు యినకొండ వీర విష్ణుచక్రం. ఏలేటి అనంతలక్ష్మి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కంటే వీర్రాఘవరావు, నల్లల గోవిందు, పెంటా విజయ్ కుమార్, గంటా రామస్వామి, జోకా గంగారావు, జాగు వీరభద్రరావు, గవరసాని రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో టొయోటా కిర్లోస్కర్ మోటర్ చర్యలు

విశాలాంధ్ర-రాజమండ్రి: తమ కస్టమర్-సెంట్రిక్ విధానానికి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ (కేటీఎం) చెన్నై, ఆంధ్రప్రదేశ్‌లోని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో (నెల్లూరు, తిరుపతి, ఒంగోలు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు) ప్రభావితమైన వినియోగదారుల కోసం ప్రత్యేక సహాయక చర్యలను ప్రారంభించింది. టీకేఎం డీలర్ భాగస్వాములతో కలిసి ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌లను ఏర్పాటు చేసింది. అవసరమైన కస్టమర్‌లకు తక్షణ సహాయం అందించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసింది. అదనంగా, టొయోటా సుషో ఇన్సూరెన్స్ బ్రోకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరద పరిస్థితులలో తమ వాహన నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మార్గదర్శకాలకు సంబంధించి వినియోగదారులకు అవసరమైన సమాచారాన్ని తెలియజేయడంలో చురుకుగా పాల్గొంటోంది.

కాంగ్రెస్ విజయోత్సవం

విశాలాంధ్ర - తాళ్ళపూడి: తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొడమంచిలి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రఫీ ఉల్లా బేగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కలిసి ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీకి 25 నుంచి 30 సీట్లు వరకే పరిమితం అయ్యాయని ప్రస్తుతం 65 సీట్లు గెలుచుకోవడం ఆనందదాయకంగా ఉందని ఈ విజయం రేవంత్ రెడ్డికి సొంతమని అన్నారు. తెలంగాణలో కొంతమంది స్వార్థపరులు ఆయనను ముఖ్యమంత్రి కాకుండా చేయాలని కుట్రపన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యున్నత స్థానానికి చేర్చిన ఆయనకే ఈ పదవి దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విజయ దంకా మోగించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కొడమంచిలి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుల్లారావు, చాగల్లు మండల ప్రెసిడెంట్ మట్టా సుబ్బారావు, చాగల్లు గ్రామ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ గెల్లా భాస్కర్, కొక్కిరిపాటి బుల్లి స్వామి, ఐనం సుబ్రహ్మణ్యం, దేవరపల్లి రవి, ఎస్.కె. అలీ బ్రదర్స్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే ధ్యేయంగా వైసీపీ పాలన

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : సంక్షేమ పథకాలే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పాలన అందిస్తుందని మండల అధ్యక్షులు ఆనాల సుదర్శన్ తెలిపారు. గురువారం ఉప్పాడ సచివాలయం 2లో ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగన్ ప్రభుత్వం ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాల సుదర్శన్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు వైయస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అందుగుడంలో ముందు ఉంటుందని అన్నారు. 2024లో మళ్లీ జగన్ ప్రభుత్వం రావడం తధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పత్రాలను అందించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాన్, ఎంపీటీసీ రాంబాబు, బుజ్జి, ఇనుమూర్తి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.